
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 14 నవంబర్ 2022







నగరంలో పర్యటిస్తూ వర్షాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తున్న కమిషనర్ హరిత

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా జిల్లా వ్యాపితంగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. కావలి నియోజకవర్గంలో అత్యధికంగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నెల్లూరు నగరంలో కురిసిన వర్షాలకు తూర్పు, పడమర ప్రాంతానికి రాకపోకలకు అంతరాయం కలిగింది. అధికారులు అప్రమత్తమయ్యారు. పోలీసులు ఎక్కడికక్కడ భద్రత ఏర్పాట్లు చేశారు. ఎస్‌పి విజయరావు పర్యవేక్షించారు. రెవెన్యూ అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

అల్పపీడనం..!

- జిల్లాలో భారీ వర్షాలు
- కావలిలో కుండపోత
- రాకపోకలు బంద్,లోతట్టు ప్రాంతాలు జలమయం
- అధికారులు అప్రమత్తం

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. నెల్లూరు నగరంలో భారీ వర్షాలు రోడ్లు నీటితో నిండిపోయాయి. మాగుంట లేఅవుట్, రామలింగాపురం, ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేట్ వద్ద అండర్ బ్రిడ్జిలు నీటితో నిండిపోయాయి. వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ డిఎస్‌పి సుభాన్, సిఐ నాగేశ్వరమ్మ ఇతర అధికారులు అన్నివైపుల రాకపోకలు నియంత్రించారు. నగరంలోని ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. ప్రధానంగా కావలి ప్రాంతంలో కుండపోత వర్షం కురిసింది. కావలి వైకుంఠపురం, రాజీవ్ నగర్, బాలకృష్ణానగర్, గ్రాయతి నగర్, మద్దూరు పాడు, ప్రాంతాల్లో నీరు ఇళ్లలోకి చేరింది. వైకుంఠ ప్రాంతంలో రోయ్యల చెరువులు నీట మునిగాయి. వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. గుడ్లూరు మండలం ఉప్పటేరు వద్ద గండ్లుపడ్డాయి. జిల్లా వ్యాపితంగా వర్షం కురుస్తోంది. మరో రెండు రోజులు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షాలు కారణంగా జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి విజయరావు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు అన్ని విధాల సహాయక చర్యలు తీసుకోవాలని, ముమ్మరంగా విజుబుల్ పోలీసింగ్ చేయాలన్నారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు, ఎవరూ వెళ్లకుండా కాపలా కాస్తున్న పోలీసులు

కొండాపురం, చేజర్ల, విడవలూరు, దిశ, రాపూరు, కొండాపురం ట్రాఫిక్ పోలీసులు, రెవెన్యూ మున్సిపల్/గ్రామ పంచాయతీ అధికారుల సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలింపు, నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని, బుచ్చి, గుడ్లూరు, కందుకూరు, సూళ్ళూరుపేట, సంతపేట, కావలి రూరల్, కోవూరు, పొదలకూరు, కలవాయి, రాపూరు, వింజమూరు, అనంతసాగరం ప్రాంతాల్లో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో సహాయక చర్యల కొరకు పోలీసు ప్రత్యేక బలగాలను సిద్ధంగా ఉన్నాయన్నారు. అల్పపీడనం వల్ల ఏమైనా ఘటనలు తలెత్తినా, అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్ - 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్: 9440796383 కు సమాచారం తెలిపితే సహాయ చర్యలు చేపడుతామన్నారు.

భాగ్యరాజ్ హఠాన్మరణం

ప్రజాశక్తి విలేకరి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజాశక్తి సాహితీ సంస్థలో గత మూడున్నరేళ్లుగా బుచ్చిరెడ్డిపాళెం విలేకరిగా విధులు నిర్వహిస్తున్న పి భాగ్యరాజు (35) ఆదివారం గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. మృతునికి భార్య, ఒక పాప, ఒక బాబు ఉన్నారు. తండ్రి పేరు ప్రసాదు, తల్లి మంజులమ్మ ఉన్నారు. వారి సొంత గ్రామం ఆత్మకూరు మండలం నల్లపరెడ్డిపల్లి. వ్యాపార నిమిత్తం రైల్వే కోడూరులో ఉంటున్నారు. భాగ్యరాజు బుచ్చిరెడ్డిపాళెంలో జీవనం సాగిస్తున్నారు. భాగ్యరాజు ఆకస్మిక మృతికి ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ అచ్యుతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ప్రజాశక్తి న్యూస్ ఎడిటర్ రాజగోపాల్ శర్మ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.



పి భాగ్యరాజ్(ఫైల్)

ప్రజాశక్తి సాహితీ సంస్థ సంతాపం

బుచ్చిరెడ్డిపాళెం ప్రజాశక్తి విలేకరి భాగ్యరాజ్ హఠాన్మరణం పట్ల ప్రజాశక్తి సాహితీ సంస్థ సంతాపం తెలిపింది. ప్రజాశక్తి జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కె కోటేశ్వరరావు, డెస్క్ ఇన్‌ఛార్జి యువి రమణయ్య, స్టాఫర్ పి బాలకృష్ణ, ప్రజాశక్తి సిబ్బంది, జర్నలిస్టులు సంతాపం తెలిపినవారిలో ఉన్నారు.

ఎపియుడబ్ల్యుజెఎఫ్ సంతాపం

బుచ్చిరెడ్డిపాళెం ప్రజాశక్తి విలేకర్ భాగ్యరాజ్ మృతికి ఎపియుడబ్ల్యుజెఎఫ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. జిల్లా కార్యదర్శి పి.. బాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి డి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. సుధాకర్, సంతాపం ప్రకటించారు. పి. బాలకృష్ణ మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోని భాగ్యరాజ్ మృతి చెందారని, ఎంతో ఉత్సహంతో జర్నలిజంలో అడుగు పెట్టి, బాగా పనిచేశారన్నారు. యువ జర్నలిస్టు మృతి ప్రజాశక్తితోపాటు, యూనియన్‌కు తీరనిలోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కమిషనర్ హరిత - లోతట్టు ప్రాంతాల్లో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలో ఎటువంటి విపత్కర పరిస్థితులను అయినా ఎదుర్కొని నివారించేందుకు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ హరిత ఆదేశించారు. ఆదివారం కురిసిన భారీ వర్షాల కారణంగా నగరంలోని మాగుంట లే అవుట్, వనంతోపు, ఇస్కాన్ టెంపుల్ తదితర ప్రాంతాలలో ప్రధాన డ్రైను మార్గాలు, ముంపునకు గురైయిన లోతట్టు ప్రాంతాలు, అండర్ బ్రిడ్జ్ ల పరిస్థితిని ఆమె కార్యాలతో కలిసి కమిషనర్ పరిశీలించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాధితుల నుంచి సమాచారం తెలుసు కుంటున్నామన్నారు. వానలవల్ల సమస్యలు ఎదురైన వారు వెంటనే 1800425 1113, 0861 230 1541 నెంబర్లకు సమాచారం అందజేయాలన్నారు.

పోలీసు అధికారులు అప్రమత్తం..

జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సిహెచ్ విజయరావు సూచించారు. వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు అన్ని విధాల సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్న కొండాపురం, చేజర్ల, విడవలూరు, దిశ, రాపూరు, కొండాపురం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు సేవలు దిస్తున్నారన్నారు. అల్పపీడనం వలన ఏమైనా ఘటనలు తలెత్తినా, పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్ - 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్: 9440796383కు సమాచారం ఇవ్వాలన్నారు.

బాలికపై లైంగిక వేధింపులు అమానుషం : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : బాలికపై నగరంలోని ఒవెల్ స్కూల్ పిఆర్‌ఒ లైంగికంగా వేధించడాన్ని సిపిఎం రూరల్ కమిటీ ఖండించింది. ఈ మేరకు ఆదివారం ధర్నా చేపట్టారు. 31వ డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నుంచి విజయలక్ష్మి లే అవుట్ ప్రాంతంలో ఉన్న ఒవెల్ పాఠశాల వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ నాలుగో తరగతి చదువుతున్న బాలిక్తై పిఆర్‌ఓ బ్రహ్మయ్యలు లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసు కొచ్చినా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఆపాఠశాలలో అన్ని గదుల్లో సిసి కెమెరాలు ఉన్నప్పటికీ కంప్యూటర్ గదిలో మాత్రం లేకపోవడానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడంతో పాఠశాల గుర్తింపును రద్దు చేసినప్పటికీ అధికార పార్టీ నాయకుల సిఫారసుతో పాఠశాలను తిరిగి యథావిధిగా నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పాఠశాల గుర్తింపును రద్దును శాశ్వతంగా రద్దు చేయాలని, పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐయం రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు బి. నాగేశ్వర్ రెడ్డి. ఎం సుధాకర్ ఎస్ కే శంషాద్. శాఖ కార్యదర్శిలు ఎస్‌కె రహీం. ఎం ముత్యాలు. ఎస్‌కె జబ్బర్. మల్లికార్జున్. ఎస్.కె మున్వార్. శేషయ్య. షబ్బీర్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ



నెల్లూరు : డివైఎఫ్ఐ 42వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా నగరంలోని 4,54వ డివిజన్లో జండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు యువత కి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. నగర కార్యదర్శి నరసింహ నగర కమిటీ సభ్యులు సురేష్ ,షాహుల్ సాదిక్ ,మహేష్ ,ఇర్ఫాన్ మాజీ నాయకులు జాఫర్ ,రియాజ్ ,రావూఫ్ పాల్గొన్నారు.

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న అజయ్‌కుమార్

నెల్లూరు : వరికుంటపాటు మండలం, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులుగా రమణారెడ్డి, హరి నారాయణ ఎన్నికైయ్యారు. ఆదివారం వరికుంటపాటు హైస్కూల్లో సిఐటియు మండల మహాసభ నిర్వహించారు.ఈ మహాసభకు సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు విజయరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు పోటీ పడి మరీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తున్నాయన్నారు. ప్రజాధనంతో నిర్మించుకున్న ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేసే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ఈ మహాసభల్లో ఏడు రంగాల నుంచి సుమారు 70 మంది పాల్గొన్నారు. అనంతరం సిఐటియు మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులతోపాటు మరో పదకొండు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. రమణారెడ్డి, రజియా బేగం,వజ్రమ్మ,ఓబయ్య పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు :రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా పేదవారికోసం కందుకూరులో ఊరిబయట నిస్సహాయలులైన వద్దులను, వికలాంగులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లును ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అందించారు. ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్, ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హాఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషఉద్దీన్ పాల్గొన్నారు.

రఫీకి అభినందనలు


ప్రజాశక్తి -కందుకూరు : ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో ఇటీవల ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రమాణ స్వీకారం చేసిన టిడిపి నాయకులు షేక్ రఫీని ఆదివారం సన్మానించి అభినందనలు తెలిపారు. రఫీ ఇంకా మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. షేక్ కరీ ముల్లా, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ జియావుద్దీన్ ,పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ బాషా, 7 వ వార్డు అధ్యక్షులు షేక్ సుల్తాన్ ,కందుకూరు టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ రబ్బాని పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు ప్రాంతంలో రోడ్లు అద్వానంగా తయారయ్యాయి. అడు గు కొక గుంత... గజానికి ఒక గోతి... అనే విధంగా దర్బరంగా మారి రాకపోకలకు ఏమాత్రం పనికిరాని విధంగా ఉన్నాయి. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక రోడ్ల మరమ్మత్తుల గురించి పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారాయి. కందుకూరు విక్కరాలపేట్ రోడ్డు ఆశాంతం గోతుల మయంగా మారింది

'సరయు' గ్రాండ్ హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని ప్రభుత్వ ఎరియా వైద్యశాల వద్ద ఘట్టమనేని చౌదరి ఎర్పాటు చేసిన సరయు గ్రాండ్ హోటల్, రెస్టారెంట్‌ను ఆదివారం ఎంఎల్‌ఎ మాను గుంట మహీధర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖు లతో పాట్టు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



హోటల్, రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ 'మానుగుంట'

వేర్వేరు కేసుల్లో నిందితులు అరెస్టు

నెల్లూరు : నగరంలోని ఒవెల్ ప్రయివేట్ పాఠశాలలో బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన పిఆర్‌ఒ బ్రహ్మయ్యానాయుడును వేదాయపాళెం పోలీసులు ఆదివారం అరెస్టు చేసినట్లు నగర డిఎస్‌పి డి.శ్రీనివాసుల రెడ్డి ప్రకటించారు. ఆదివారం నగర డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుడి అరెస్టుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. లైంగికంగా వేదింపులకు గురిచేస్తున్నట్లు బాలిక తల్లిదండ్రులు శనివారం వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో నిందితుడిపై ఎస్‌సి,ఎస్‌టి కేసు, ఫోస్కో యాక్టు సెక్షన్‌లతోపాటు , మరికొన్ని సెక్షన్లలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఈ దర్యప్తులో భాగంగా నిందితుడిని బుజబుజనెల్లూరు ప్రాంతంలో వేదాయపాళెం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

పొదలకూరు : హత్యాయత్నం కేసులో ఇద్దరు యువకులను పొదలకూరు పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పట్టణంలోని పొదలకూరు సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో సిఐ సంగమేశ్వర రావు , ఎస్ఐ కరిముల్లా ఆ వివరాలను వెల్లడించారు. ఈ నెల 11వ తేదీన శ్రీ సాయిబాబా గుడికి వెళ్లే దారి వద్ద కాకతీయ కాలేజీలో డిగ్రీ పూర్తిచేసి ఉన్న మర్రిపల్లి గ్రామానికి చెందిన డోలా రఘ అనే యువకుడిపై విజ్ఞాన్ కాలేజి, ఎస్వీబివిడి కళాశాలలో చదువుతూ మధ్యలో ఆపేసిన అక్కరపాక శివ , పందిటి తేజ అనే యువకులు పాత గొడవలు మనస్సులో పెట్టుకొని కత్తి సహాయంతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడబోయారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేశారు.

అదాని పోర్టు ఆధ్వర్యంలో

ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



చిల్డ్రన్స్ డేలో సిఇఒ జిజెరావు తదితరులు

ప్రజాశక్తి - నెల్లూరు

అదాని కష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చిల్డ్రన్స్ డే ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోర్టు ఉద్యోగులు కార్మికులు కుటుంబ సభ్యులతో పాటు వందల మంది పిల్లలు ఈ కార్యక్ర మంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిల్డ్రన్స్ డే ముందస్తు వేడుకల సందర్భంగా పిల్లలకు డ్రాయింగ్ , మ్యాజిక్ షో, సింగింగ్, వ్యాసరచన, వకత్వం, ఆర్చరీ ,వివిధ రకాల ఆటలు పోటీలను పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆదాని కష్ణపట్నం పోర్ట్ సిఇఒ జి జె రావు హాజరై మాట్లాడారు. పిల్లల్ని చూస్తుంటే నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు వస్తున్నాయన్నారు. నేటి తరం పిల్లలు ఎంతో ఉత్సాహంగా ధైర్యంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనటం ఆనందాయి కమన్నారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడలు వివిధ ఆటలు పోటీలతోపాటు వారివారి ఆసక్తి ఉన్న రంగాల్లో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని ఆయన తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో పిల్లలు ముందుకు సాగితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. తొలుత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ సి ఓ ఓ సంజయ్ కొత్త ,అదాని కష్ణపట్నం పోర్ట్ అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, మనీష్ దావే, అశోక్ మిశ్రా, జైలాల్ రామకష్ణ ,రామానంద్ యాదవ్ ,హెచ్ ఆర్ డి జిఎం సిహెచ్ శ్రీనివాస్, పుచ్చలపల్లి శ్రీనివాసులు, వివిధ విభాగాల హెచ్ఒడిలు ,ఉద్యోగులు, పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం : కాకాణి

వెంకటాచలం : పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో గొలగమూడి శ్రీ వెంకయ్య స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులతో భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమ వైద్యశాలను ప్రారంభించడ్లం శుభపరిణామమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గొలగమూడిలోని భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఈవోబాల సుబ్రహ్మణ్యం, ట్రస్టు సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి భగవాన్ వెంకయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రూ. 5 కోట్లతో నిర్మించిన భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమ వైద్యశాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆలయ సమీపంలో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజనాలకు హాజరైన భక్తులకు మంత్రి స్వయంగా వడ్డించి, భక్తులతో కలిసి భోజనం చేశారు.ఆలయ ఇఒ బాలసుబ్రమణ్యం, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఈదూరు రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్, స్థానిక నాయకులు మందల వెంకట శేషయ్య, ప్రదీప్ రెడ్డి, రాజా నాయుడు పాల్గొన్నారు.



పరిశ్రమల స్థాపనే లక్ష్యం కావాలి



సిఇఒ సాందీప్‌ను సత్కరిస్తున్న కంచర్ల రామయ్య

ప్రజాశక్తి -కందుకూరు

పరిశ్రమల్లో ఉద్యోగాల కోసం వెంపర్లాడకుండా వాటి స్థాపన లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని విశిష్ట ఇన్నోవేటర్స్ లిమిటెడ్ సీఈఓ సాందీప్ ఉద్బోధించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ లో మూడు రోజులు పాటు జరిగిన ఎంబేడెడ్ ఐ.ఓ.టి (ఇఎస్-ఐఓటి) ప్రయోగాత్మక శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడారు. కోర్ జాబ్స్ భవిష్యత్తు స్థిరీకరణకు బాటలు వేస్తాయన్నారు. సాఫ్ట్ వెర్ జాబ్స్ లో పలు ఒడిదుడుకులుంటాయనేది జగద్విదిత మని సందీప్ అభివర్ణిం చారు. సెల్ఫిస్ (స్వార్థం) ప్రతి ఒక్కరిలో ఉండాలని, అది తనకే పరిమితం కాకుండా సామాజిక సెల్ఫిష్ గా ఉంటే బహు ప్రయోజనమని వివరించారు. ఏదైనా శిక్షణ పొందిన తర్వాత ప్రాక్టీస్ నిరంతరంగా ఉండాల్సిన ఆవశ్యకతను ప్రకాశం టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇంటర్నెట్ లో ఉచితంగా లభించే పలు సర్టిఫికేషన్స్ కోర్సులు జాబ్ ఇంట ర్వ్యూలలో బలోపేతంగా ఉంటాయని విజయ్ వివరించారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ వ్యయ ప్రయాసలతో విద్యార్థుల సంక్షేమానికి ఏర్పాటు చేస్తున్న వర్క్ షాప్ లు, శిక్షణ కార్యక్రమాలు సత్ఫలితాలు నిస్తూఉండడం ఆనందంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ప్రాజెక్టుల రూపకల్పనలో మినీ కోల్డ్ స్టోరేజీద్వారా తమ కాలేజీ ఇఇఇ విద్యార్థులు 2022 ఛాంపియన్స్ గా ప్రథమ స్థానం సాధించడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామన్నారు. మూడు రోజుల స్వల్ప కాలంలో ఇఇఇ విద్యార్థులకు ఇచ్చిన ఇఎస్-ఐఓటి శిక్షణ రెండు సంవత్సరాల విద్యార్థుల అనుభూతికి కతజ్ఞతగా సిఇఒ సాందీప్ ను సత్కరించారు. అకడమిక్ ఇన్‌ఛార్జి ఎస్.ఎం మీరావలి ఆహ్వానం మేరకు వచ్చిన పూర్వ విద్యార్థి శివకష్ణ విద్యార్థులకు ఉపాధి కల్పనలో పరిపూర్ణ సహకారం భరోసా ఇచ్చారు.

ఘనంగా కార్తీక వన భోజనాలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు వాసవి నగర్‌లో వాసవి నగర్ ఆర్యవైశ్య డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన వనభోజనాల్లో శాసనసభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఆదివారం పాల్గొన్నారు. శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనభోజనాల కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఐక మత్యంగా కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం, తాను పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. వాసవి నగర్ ప్రెసిడెంట్ ఇడుపులపాటి రంగారావు ఎంఎల్ఎకు ధన్యవాదాలు తెలిపారు. మురారిశెట్టి శ్రీకాంత్, పబ్బిశెట్టి శివ, అప్పల మధు, తాతా సంపత్,మురారిశెట్టి సుబ్బారావు, మోదడుగు నరసింహం, కందగడ్ల వెంకటేశ్వర్లు,మురారిశెట్టి శ్రీను,చీదేళ్ల వేణుగోపాల్, కోటా నరసిహం, కనమర్లపూడి మురళి,చక్కా వెంకట కేశవరావు, మోదడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



హాజరైన 'ఇంటూరి :పట్టణంలోని వాసవినగర్ ఆర్యవైశ్య డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో వాసవినగర్ లోని వరసిద్ధి వినాయక స్వామి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం పాల్గొన్నారు. వాసవి నగర్ ఆర్యవైశ్య డెవలప్మెంట్ అధ్యక్షులు ఇడవలపాటి రంగారావు, సెక్రెటరీ అప్పల మధు, ట్రెజరర్ తాత సంపత్, నియోజకవర్గ టిడిపి వాణిజ్యభాగం అధ్యక్షుడు మొదడుగు వెంకటేశ్వర్లు,

వర్షంలోనూ 'గడపగడపకు మన ప్రభుత్వం'

వెంకటాచలం : మండలంలోని కంటేపల్లిలో గడపపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంఆదివారం వర్షంలోనూ కొనసాగింది. ్రతి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిర్వహించారు. మాజీ జెడ్‌పిటిసి మందల వెంకట శేషయ్య స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు కిరణ్ రమేష్ ఆయా శాఖల అధికారులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించని కేంద్రం



నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ సంస్థల దిగ్గజాలకు ఏజెంట్ గా మారి కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్ విమర్శించారు. ఆదివారం మండలంలోని నరుకూరులోని సాయిబాబా మందిరంలో సిఐటియు మండల మహాసభ జరిగింది. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా అధ్యక్షతన జరిగిన ఈ మహా సభకు ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతూ కార్మికులకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, సిఐటియు మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాడ్యువిటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దామోదరం సంజీవయ్య ధర్మల్ విద్యుత్ కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మహాసభ డిమాండ్ చేసింది. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాల్తిరెడ్డి రమణమ్మ, పచ్చ మధు, రైతు సంఘం నాయకులు వేగూరు శంకరయ్య, స్కీం వర్కర్లు రేవతి, కోసూరు విజయమ్మ, మధుసూదనమ్మ, రేణుకమ్మ, భవన నిర్మాణ కార్మికులు అన్నం పుట్టయ్య, నాసిన చెన్నయ్య, నాసిన పవన్, నరసయ్య, జాన పుట్టయ్య, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ సభ్యులు కె. వెంకట శేషయ్య, దయాకర్, భాష, కనకయ్య, యాసిన్, గూడ్స్ షెడ్డు ముఠా వర్కర్స్ అన్నాబత్తిన సీనయ్య, నాసిన గోపి, అన్నం పరశురామయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ : 21 మంది సభ్యులతో సిఐటియు మండల నూతన కమిటీ ఏర్పడింది. కమిటీ నూతన అధ్యక్షులుగా ఎస్.కె మస్తానమ్మ, కార్యదర్శిగా మారుబోయిన రాజా, గౌరవా ధ్యక్షులుగా వేగూరు వెంకయ్య, కోశాధికారిగా ఎస్. మధుసూదనమ్మ, ఉపాధ్యక్షులుగా మారు బోయిన వెంకట శేషయ్య, సహాయ కార్యదర్శిగా తమ్మిరెడ్డి రేవతిలతో నూతన కమిటీ ఏర్పాటయింది.

జిల్లాలో ఎడతెరపిలేని వర్షాలు

కందుకూరు :కందుకూరు ప్రాంతంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు కురిసిన వర్షాలకు వాగులు, వంకలు, పొంగి ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. గుడ్లూరు మండలంలోని ఎలికేరు ఇతర వాగులు ప్రవహించడంతో రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. పట్టణం లోని ప్రశాంతి నగర్, కోటకటవీధి వర్షం నీటితో నిండిపోయాయి. సిఐ వెంకట్రావు, పట్టణ ఎస్ఐ కిషోర్ బాబు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకునన్నారు.

పొదలకూరు : మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఎలాంటి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పొదలకూరు ఎస్ఐ కరిముల్లా ఆదివారం పలు వాగులను పరిశీలించారు.

తోటపల్లిగూడూరు : మండలం కోడూరు గ్రామంలో ఆదివారం పిడుగు పడింది. పిడుగు శివాలయం వీధిలో జన వాసాలకు అతి సమీపంలో పడినప్పటికీ ఎటువంటి ప్రాణాపాయం సంభవించక పోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకొన్నారు.

నీట మునిగిన జగనన్న కాలనీలు

ప్రజాశక్తి -గుడ్లూరు :రెండు రోజులుగా కురిసిన వర్షం ధాటికి గుడ్లూరుకు సమీపంలో ఎమ్మెస్సార్ గిరిజన కాలనీ పక్కన పేదలకు పంపిణీ చేసిన జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు నీట మునిగాయి. స్థలాలకి మట్టి తోలక పోవడంతో పల్లపు ప్రాంతంలో ఉన్న ఈ ప్లాట్ లన్నీ వర్షపు నీటిలో మునిగిపోయాయి. స్థలాలను సదును చేయడానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన అధికారులు మేరక చేయకపోవడంతో వర్షం ధాటికి స్థలాలు కనిపించకుండా నీట మునిగిపోవడంతో లబ్ధిదారులు తమ స్థలాలు చూసుకుని ఆందోళన వ్యక్తం చేశారు సుమారు 150 కుటుంబాల వారికి జగనన్న కాలనీ పేరుతో ఇండ్ల స్థలాలు రెండు సంవత్సరాల క్రితం పంపిణీ చేశారు. పల్లపు ప్రాంతంలో ఉన్న ఈ స్థలాలకి మెరక మట్టి తోలితే ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ఉన్నప్పటికీ మెరక లేకపోవడంతో వర్షం కురిస్తే ఇల్లు మునిగిపోతాయని భావించి ఇప్పటికీ ఇల్లు నిర్మించుకోలేదు ఇప్పటికైనా అధికారులు నీట మునగకుండా ఉండేందుకు గ్రావెల్ మట్టి తోలాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

గుడ్లూరు - కావలి మధ్య రాకపోకలు బంద్

గుడ్లూరు - కావలి మధ్య రాకపోకలు బంద్ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుడ్లూరు మండలంలోని చెరువులు, వాగులు నిండుకుండలా మారాయి. ఆదివారం ఉదయం గుడ్లూరు తెట్టు ప్రధాన రహదారిపై, రాళ్లవాగు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో గుడ్లూరు - కావలి మధ్య రాకపోకలు ఆగిపోయాయి. భారీ వర్షం కారణంగా గుడ్లూరు మండలం చెమిడిత పాడు దగ్గర వరద పొంగి ప్రవహిస్తోంది.

'జగనన్న కాలనీల పేరిట మోసం'



ప్రజాశక్తి-బిట్రగుంట : జగనన్న ఇళ్ల పేదలందరికీ కన్నీళ్లు జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు, కార్యకర్తలు బోగోలు మండలం, తాళ్లూరు, చైతన్య నగర్‌లో జగనన్న కాలనీ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాట్లాడుతూ 2022 జూలై నుమారు 18 లక్షల ఇళ్లు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఇస్తామని చెప్పి ఇప్పటి ఇంతవరకు ఒక్క పునాది రాళ్లు కూడా వెయ్యని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ఎంఎల్‌ఎ ఒత్తిడి తెచ్చి త్వరగా పేదలకి ఇళ్లు అందించాలని జనసేన డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, బోగోలు మండల అధ్యక్షుడు సురేంద్ర, మండల జనసైనికులు తిరుమల శెట్టి సురేష్, వెంకటేష్, హజరత్, అమీరిశెట్టి నరసింహారావు, ఇండ్ల శ్రీరామ్, తిరుమల శెట్టి అంకయ్య, తిరుమల శెట్టి హజరత్, అమిరిశెట్టి దినేష్, తిరుమల శెట్టి శ్యామ్, లక్ష్మకుల ఆకాష్, పోలంకు దయాకర్ నరసింహులు, గయాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో విగ్రహప్రతిష్ట

ప్రజాశక్తి కొడవలూరు : నార్తురాజుపాలెంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో డిసెంబర్ 7వ తేదీ నుంచి మూడ్రోజులపాటు విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు వెల్లడించారు. చలపతిరావు తల్లిదండ్రులు వీరి సుబ్రమణ్యం, సుందరమ్మల జ్ఞాపకార్థం సొంత నిధులతో నార్తురాజుపాలెం దళితవాడలో రామాలయం నిర్మిస్తున్నారు. ఈ నూతన ఆలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠకు ఆదివారం శాస్త్రోక్తంగా ముహూర్తం ఖరారు చేశారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో రామాలయం లేకపోవడంతో రచ్చబండపై దేవుని పటాలు పెట్టి పూజించేవారన్నారు. ఇక్కడ రామాలయం ఆవశ్యకతను భావించి సొంత నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయినందున సీతారాముల విగ్రహ ప్రతిష్ఠకు ముహూర్తం నిర్ణయించినట్లు తెలిపారు. డిసెంబర్ 7,8,9 తేదీల్లో అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

న్యాయ సేవాధికార సంస్థ పటిష్టంగా పని చేయాలి

ప్రజాశక్తి-కావలి : రాజ్యాంగంలో ప్రజలకు ఉన్న హక్కులు బాధ్యతలు ఎల్లవేళల గుర్తు చేస్తూ, వారిని చైతన్య పరుస్తూ న్యాయ సేవాధికార సంస్థ పని చేయాలని, ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త ఇసకల సాయి ప్రసాద్ ప్రకటనలో పిలుపునిచ్చారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎప్పటికప్పుడు ఉచిత న్యాయ సహాయం అందించాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో వారిలో ఉన్న రుగ్మతలు తొలగించి చైతన్య పరుస్తూ సామాజిక న్యాయాన్ని అందించేందుకు ప్రభుత్వంతో పాటు ఈ న్యాయ సేవాధికార సంస్థలు సేవలు అందిస్తే, ప్రజలకు న్యాయంతో పాటు చైతన్యం కలుగుతుందన్నారు.

వృథాగా తాగునీరు

- పట్టించుకోని అధికారులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పురపాలక పరిధిలోని స్వచ్ఛమైన నీరందించాలని సంకల్పంతో ఆదాని గ్రూప్ సౌజన్యంతో ఎంజిఆర్ సుజల పథకం ద్వారా తాగునీటిని పురపాలకం అందిస్తున్నది. ప్రతి వీధికి ఒక ట్యాప్‌ను ఏర్పాటు చేసి.. రీఛార్జ్ కార్డు ద్వారా నీటిని ప్రజలు అందిస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం నుండి జెఆర్‌పేట జవహర్ లాల్ వీధి ప్రాంతంలో ఉన్న ఎంజిఆర్ సుజల పథకం ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయి వృథాగా నీరు పోతుంది. ఇది గమనిస్తున్న ప్రజలు చూసి ఆపే ప్రయత్నం చేసిన నీరు ఆగలేదు. గంటల కొద్ది నీరు వృథాగా పోతూ ఉంది కానీ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోలేదు. ఒకవైపు ప్రజలు నీటిని పొదుపు చేయండి అని చెబుతున్న అధికారుల నిర్లక్ష్యంతో నీటిని వృథా చేయడం సమంజసమా అని ప్రజలు విమర్శిస్తున్నారు.

కార్తీక మాస వనభోజన మహోత్సవం

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవస్థానంలో ఆదివారం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ముస్సురాల రాఘవయ్య అభిషేకం ఉదయం అనంత నారాయణ తులసి కల్యాణం, వేద పండిత సత్కారం, లక్ష పసుపు కొమ్ముల నోము, బ్రాహ్మణ వన సమారాధన కార్యక్రమాలు చేపట్టారు. బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నాయని ఆ సంఘం సెక్రెటరీ రాధాకృష్ణ పేర్కొన్నారు.



చెరువును తలపిస్తున్న పాఠశాల ఆవరణం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలో నీళ్లు చేరి చెరువులు తలపిస్తున్నాయి. పాఠశాలలో బాలురు, బాలికలు సుమారు 400 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో నీరు నిలవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, జెడ్‌పిటిసి మద్దిబోయిన కీర్తన పాఠశాల సమస్యపై జెడ్‌పి చైర్మన్ నెల్లూరులోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం కూడా సమర్పించారు. జై భీమ్ సేవాదళ్ వ్యవస్థాపకులు బత్తుల రవిచంద్ర పాఠశాలలోని సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఉన్నత అధికారులకు వినతి పత్రం సమర్పించిన సమస్య ఇంతవరకు తీరలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. వర్షాకాలంలో విద్యార్థులు తరగతి గదులకు పోవాలంటే చాలా ఇబ్బందికరంగా మారుతుంది. పాఠశాల బయట డ్రెయినేజీ కాల్వ ఉండడంతో డ్రెయినేజీ కాలువలోని మురికి నీరు పాఠశాల ఆవరణంలో వచ్చి చేరడంతో అక్కడ దోమలు ఎక్కువగా ఉత్పత్తి అయి తరగతి గదుల్లోకి వస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల సమస్యకు శాశ్వత పరిష్కారం జిల్లా ఉన్నత అధికారులు చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు

- కార్పొరేషన్ కమిషనర్ హరిత



ప్రజాశక్తి-నెల్లూరు

సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కార్పొరేషన్ కమిషనర్ హరిత పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందజేయాలన్న సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ప్రారంభించిందన్నారు. నగరంలోని అన్ని డివిజన్ల వారీగా సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వాలంటీర్లు, కార్యదర్శుల సేవలు ఏ తరహాలో ఉన్నాయో కమిషనర్ మాటల్లోనే..

ప్రశ్న. నగరంలో రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అనేక ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి.. అండర్ బ్రిడ్జీలు వర్షపు నీటితో నిండిపోయి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి కార్పొరేషన్ ఎటువంటి చర్యలు తీసుకుంది...?

జవాబు. నగర వ్యాప్తంగా కురుస్తున్న నేపథ్యంలో నగరంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదరైనా స్పందించి సేవలందించేందుకు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేశాం. మాగుంట లే అవుట్, వనంతోపు, ఇస్కాన్ టెంపుల్ తదితర ప్రాంతాలలో ప్రధాన డ్రెయిను మార్గాలు, ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాలు, అండర్ బ్రిడ్జిల పరిస్థితిని అధికారులతో కలిసి పర్యవేక్షించాం. భారీ వర్షాలకు వరద నీరు పెరుగుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలు కార్పొరేషన్ సూచించిన 18004251113, 0861 2301541 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించి పునరావాసం కల్పించే ఏర్పాట్లు చేశాం.

ప్రశ్న. సచివాలయల్లో పనిచేస్తున్న వాలంటీర్లు, కార్యదర్శులు విధి విధానాలు ఏమిటీ, డివిజన్ల పరిధిలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్ల, కార్యదర్శుల పనితీరు ఎలా ఉంది..?

జవాబు. ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికీ అందజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రారంభించింది. వాలంటీర్లు, కార్యదర్శులు ఎటువంటి లాభాపేక్ష లేకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ప్రజా సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో జగనన్న కాలనీలు, టిడ్కో గృహాల పంపిణీ చేయడం, ముఖ్యంగా ప్రతినెలా మొదటి తేదీన వృద్ధులకు వారి ఇంటి వద్దకే వాలంటీర్లు వెళ్లి ప్రభుత్వం అందజేసే ఫించన్ అందజేయడం సజావుగా సాగుతుందన్నారు.

ప్రశ్న.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాలు పథకంలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరగటం లేదని, మౌలిక వసతుల కల్పనలో సైతం అధికారులు అలసత్వం వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. నిజమేనా..?

జవాబు. జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, మౌలిక వసతులను కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు అధికారులకు సూచిస్తున్నాం. జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో అత్యంత నాణ్యమైన మెటీరియల్‌ను కాంట్రాక్టర్లు వినియోగించాలని, నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రతిరోజు నివేదికలు అందజేయాలని ఆదేశించాం. ప్రభుత్వ విధులపై, పథకాల అమలులో అలసత్వం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటాం. జగనన్న ఇళ్ల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తున్నట్లు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న. మంజూరైన గృహాలకు రుణాలు ప్రక్రియ ఆలస్యంగా సాగుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు అలసత్వం వహిస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు..?

జవాబు. అర్హులైన లబ్ధిదారులందరికీ బ్యాంకుల నుంచి త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని ప్రతినిధులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ఇప్పటికే 703 మంది లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా గృహ నిర్మాణాలకు రుణాలు మంజూరు చేశాం. వీరందరికీ స్థలాల రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేసి విడతల వారీగా గృహాలను లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులందరికీ బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేసి శాశ్వత గృహ హక్కు పథకం వర్తింప చేయాలని సూచించాము. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే సమయంలో బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు ఎటువంటి ఇబ్బందులు కలుగ చేసిన తమ దృష్టికి తీసుకురావాలి.

ఇంటర్వ్యూ

వెనకబడిన ప్రాంతాల్లో వలసలను అరికట్టాలి

సిఐటియు మండలమహాసభలో జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్



అనంతసాగరం నూతన కమిటీతో అజయ్‌కుమార్

ప్రజాశక్తి-వరికుంటపాడు

జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, యువతీ యువకుల వలసలను అరికట్టేందుకు ఈ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరికుంటపాడు స్థానిక హైస్కూల్లో ఆదివారం జరిగిన సిఐటియు మండల మహాసభకు అజయ్‌కుమార్‌తోపాటు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు విజయరామిరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకొని, యజమానులకు అనుకూలంగా మార్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ పరిశ్రమ అయిన జెన్కోను ప్రయివేటీకరించే ఆలోచనను ప్రభుత్వాలు విరమించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రయివేటీకరణ విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికవర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటీని ఎనుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా రమణారెడ్డి, హరి నారాయణలతోపాటు మరో 11మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. మహాసభలో రమణారెడ్డి, రజియా బేగం, వజ్రమ్మ, ఓబయ్య, 7 రంగాలలో సుమారు 70మంది పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యలయంలో సిఐటియు మండల మహాసభను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, యుఇఇయు రాష్ట్ర నాయకులు జి.శివప్రసాద్ విచ్చేసి ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సంఘం సిఐటియు అని తెలియజేశారు. డిసెంబరు 11,12 తేదీలో ఆత్మకూరులో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 19 మందితో సిఐటియు మండల కమిటీని ఎన్నికున్నారు. అధ్యక్షులుగా ఎస్‌కె.మీర మోధిను, కార్యదర్శిగా ఎస్‌కె.అన్వర్ బాషా, ఉపాధ్యక్షులుగా ధనమ్మ, ఇమమ్, సహాయ కార్యదర్శులుగా సునిత, విజయ్, కోశాధికారిగా ఎస్‌డి సంధానీలను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, ఆశావర్కర్స్, అంగన్‌వాడీ వర్కర్స్, కరెంట్ కార్మికులు, విఆర్‌ఎలు, పాఠశాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు నరసింహులు సంతాపసభ



ప్రజాశక్తి-మర్రిపాడు

ఇటీవల మృతి చెందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు మందాడి నరసింహులు సంతాప సభను ఆదివారం యుటిఎఫ్ మండల శాఖ ఘనంగా నిర్వహించింది. ముందుగా కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి వి శేషు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ సహచర ఉపాధ్యాయులతో సత్ప్రవర్తనతో మెలుగుతూ ఉత్తమ ఉపాధ్యాయునిగా, గుర్తింపు పొందారని సమాజంలో అట్టడుగున ఉన్న పేదలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అల్లంపాడు సర్పంచ్ వీరారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నరసింహులు మతి అందరికి తీరని లోటన్నారు. ఆయన ఉపాధ్యాయుడు గానే కాకుండా ప్రతిఒక్కరితో కుటుంబ సభ్యుడుగా మెలుగుతూ కష్టాలలో ఉన్న వారికి తమ సహాయ సహకారాలు అందించేవారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. సహచర ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు ఉపాధ్యాయుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపసభ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయుడు నరసింహులు జ్ఞాపకార్థం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 40 మంది వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్‌ప్రసాద్, మాజీ ఎంఇఒ సత్యనారాయణ, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఖాజా రసూల్, సుధాకర్, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మూలి వెంగయ్య, మండల కార్యదర్శి రహంతుల్లా, యుటిఎఫ్ సభ్యులు సుబ్బరాయుడు, నాయబ్, వైసిపి మాజీ కన్వీనర్ శ్రీనివాస్ నాయుడు, కుటుంబ సభ్యులు మందాటి శ్రీనివాస్‌నాయుడు శ్రీరాములు నాయుడు, శ్రీధర్ నాయుడు, తోటి ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

పిఆర్ ఇంజనీర్ల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



ప్రజాశక్తి-నెల్లూరు

ఎపి పంచాయతీరాజ్ ఇంజనీర్ల అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. నగరంలోని పిఆర్ కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయ సమావేశ మందిరంలో రిటైర్డు కార్యనిర్వాహక ఇంజనీరు వి.చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా ఎం.బాబురావు, ఉపాధ్యక్షుడిగా కె.సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.లక్ష్మీనారాయణ, ట్రెజరర్ వి.మన్మదయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డి.ఉమా మహేశ్వరరావు తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి 2 వేల జనాభా కోసం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం ఆరుణమ్మతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన జెడ్‌పి చైర్మన్ ఆనం ఆరుణమ్మ, ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిలను వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సచివాలయ భవనాన్ని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, సచివాలయ నిర్మాణ స్థల దాతలు కలసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో సంక్షేమ పాలన అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంచాయతీల్లో సచివాలయ వ్యవస్థ కోసం ఇలా దాతలు స్థలాన్ని అందచేయడం అభినందనీయమని, గ్రామానికి అవసరమైన ప్రభుత్వ సముదాయాలు ఒకే చోట ఉండడంతో ప్రజలు కూడా పనుల కోసం మరెక్కడా తిరగాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకునేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులతో పాటు ప్రజలు తమ పూర్తి సహకారం అందిస్తేనే మోడల్ పంచాయతీలుగా రూపొందుతాయని, తద్వారా పంచాయతీలు అభివృద్ధి చెందడమే కాక ప్రజలంతా సమస్యలు లేకుండా ఉంటారని సూచించారు. కార్యక్రమానికి జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్న లక్ష్మి, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, వల్లభనేని రాజేంద్రనాయుడు, వాసుపల్లి లక్ష్మిరెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లక్ష దీపోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

వి.పి.ఆర్.ఫౌండేషన్ - కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వి.ఆర్.సి గ్రౌండ్‌లో మూడోరోజు ఆదివారం కార్తీక మాస లక్ష దీపోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 8:30 గంటలకు విశేష రుద్రహోమం, 9:00 గంటలకు 501 మంది దంపతులతో సామూహికంగా వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతం నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు వి.పి.ఆర్ ఫౌండేషన్ వారితో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం 5 - 6:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 6:15 గంటలకు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తిపీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతీస్వామి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారితో లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7:30 గంటలకు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తిపీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతీస్వామి వారి అనుగ్రహభాషణం, 8:00 గంటలకు శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సిటీ ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్ యాదవ్, జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, స్థానిక సలహా కమిటీ, ఎస్ వి దేవస్థానం, ఉత్తర భారత దేశ తిరుమల తిరుపతి దేవస్థానాల, న్యూ ఢిల్లీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి సుజిత, ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, సూళ్లూరుపేట ఎంఎల్‌ఎ కిలివేటి సంజీవయ్య, రంగారెడ్డి, చిరంజీవిరెడ్డి, నగర ప్రముఖులు, కార్పొరేటర్లు, లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు కంజర్ల భాస్కర శర్మ, మద్దిన విశ్వనాథ్, ఆమంచర్ల వెంకట ప్రభాకర్ శర్మ, సునీల్ కుమార్, విజయసారధి, తిరుపాల్ రెడ్డి, పవన్‌స్వామి, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

కోవూరులో ఎసిబి తనిఖీలు

ప్రజాశక్తి-కోవూరు

జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో జరిగిన అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల నివాస గృహాలపై ఎసిబి అధికారులు తనిఖీలు పరంపర కొనసాగుతూ ఉంది. అందులో భాగంగా ఆదివారం కోవూరు శ్రీనివాస సినిమా హాల్ సమీపంలోని సూరి పవన్ ఇంట్లో సోదాలు జరిపారు. పవన్ కుటుంబ సభ్యులను విచారించారు.

అక్రమ లేఅవుట్లకు నోటీసులు జారీ

ప్రజాశక్తి-కలిగిరి : మండల పరిధిలోని అక్రమ లేఅవుట్లు గుర్తించిన అధికారులు 20శాతం పెనాల్టీ చెల్లించాల్సిన నోటీసులు జారీకి సిద్ధం చేసినట్లు మండల విస్తరణ అధికారి వెలుగోటి మధు ఆదివారం తెలిపారు. ప్రభుత్వ అనుమతులు పొందాలంటూ సూచన పెనాల్టీ చెల్లించకపోతే పంచాయతీరాజ్ చట్టం లేఅవుట్ నియమ నిబంధనలు అనుసరించి గ్రామపంచాయతీ వారిచే లేఅవుట్‌లోని సర్వే రాళ్లను, లేఅవుట్లను తొలగించి దానికయ్యే ఖర్చును లేవుట్‌దారుల నుండి వసూలు చేయబడునని తెలిపారు.



సబ్‌జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సబ్ జైలులో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా స్పెషల్ మెజిస్ట్రేట్ ఎం.రామకృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు మంచి ప్రవర్తనతో మెలగాలని వారి జీవితంలో పరివర్తన రావాలని సూచించారు. అలాగే ఉచిత న్యాయవాదిని ప్రభుత్వం వారి కోసం ఏర్పాటు చేస్తుందని ఎవరైనా సంవత్సరం లోపు రూ.లక్ష లోపు ఆదాయం గల వారికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని సూచించారు. వారి భోజన వసతులను, ఇబ్బందులను తెలుసుకున్నారు. న్యాయవాదులు నందా ఓబులేసు, జైలు సూపరింటెండెంట్ ఎం.విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నీటిలో మునిగిన బి.కె. నగర్ ను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

నేతల నిర్లక్ష్యంతోనే బాలక్రిష్ణారెడ్డినగర్ జల దిగ్బంధం

ప్రజాశక్తి-కావలి

పాలకుల నిర్లక్ష్యంతోనే 16వ వార్డు బాలక్రిష్ణారెడ్డి నగర్ వర్షాలు పడితే జల దిగ్బంధంలలో చిక్కుకు పోతుందని సిపిఎం నాయ కులు పేర్కొన్నారు. ఆదివారం సిపిఎం నాయకులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి, భారీ వర్షాలకు జలమయమైన రోడ్లును ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ బాలక్రిష్ణారెడ్డి నగర్ ఏర్పడి సుమారు 29 సంవత్సరాలైందన్నారు. ఇక్కడ సుమారు 1000 కుటుంబాల నిరుపేదలు నివాసముంటున్నారన్నారు. వీరందరూ నిత్యం కూలీ పనులు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. ఈ కాలనీలో రెండు మూడు రోడ్లు మినహా మిగిలిన వీధులన్నీ కురుస్తున్న భారీ వర్షాలకు జలమయమై, ప్రజలు తిరగలేని పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికలప్పుడు వాగ్దానాలు చేసిన ప్రజా ప్రతినిధుల మాటలు నీటిమూటల లాగే మిగిలిపోతున్నాయన్నారు. ఎంతోమంది అధికారులు, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పేదల సమస్యలలో మార్పు లేదని, దానికి బాలక్రిష్ణారెడ్డి నగర్ పేదలే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, అక్కడ రోడ్లు డ్రెయినేజీ వసతులు ఏర్పాటు చేసి పేదల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు యర్రంశెట్టి క్రిష్ణమోహన్, పి.పెంచలనరసింహం, నాయకులు కె.చెన్నయ్య, మోతే సాయి, తదితరులున్నారు.

పేదలను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-అల్లూరు



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పూట గడవక పస్తులుంటున్న పేద ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వుడ్‌హౌస్‌పేట గ్రామానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజుల నుండి వర్షాలు విపరీతంగా కురుస్తున్న క్రమంలో దళితులు, గిరిజనులు, మధ్యతరగతి ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారని తెలియజేశారు. ఇళ్ల నుండి బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పనులు లేక అర్ధాకలితో అలమటిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను విరివిగా అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న జగన్మోహన్‌రెడ్డి విపత్తుల సమయంలో ఆపదలో ఉన్న వారికి రూ.2వేల ఆర్థికసాయం అందించాలని ప్రభుత్వానికి సూచించారు. బటన్ నొక్కితే ఏవిధంగా వారి అకౌంట్లోకి జమవుతుందో అదేవిధంగా నిరుపేదలను గుర్తించి చేయూతనివ్వాలని కోరారు. భారీ వర్షాలకు ప్రజలు అతలాకుతలమవుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం సిగ్గుచేటన్నారు. అధికార యంత్రాంగం ప్రజల బాగోవులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని, ఇది అధికారులకు సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఇప్పటివరకు మండలంలో ఏ ఒక్క గ్రామాన్ని కూడా సందర్శించిన దాఖలు లేవని దుయ్యబట్టారు. ఆయా కాలనీలలో జోరు వర్షాలకు అంతర్గత రోడ్లు ఛిద్రంగా తయారయ్యాయని దుయ్యబట్టారు. జిల్లా కలెక్టర్ సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు.

గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-అల్లూరు



భారీ వర్షాలతో అతలా కుతలమవుతున్న గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పులి చెంచయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బట్రకాగొల్లు, వుడ్‌హౌస్‌పేట గిరిజన కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇళ్లు, రోడ్లు పూర్తిగా దెబ్బతిని ఇళ్లల్లోకి వర్షపు నీరు వచ్చిందని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఆదుకొని వసతులు సమకూర్చాలని కోరారు. అలాగే కావలి మండలంలో అడవి రాజుపాలెం తదితర గ్రామాల్లో పర్యటించడం జరిగిందని వివరించారు. సంబంధిత విషయంపై వెంటనే ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి మందా రాణికి ఫోన్ చేసి విషయం తెలియజేసినట్లు, ఆమె వెంటనే తగు చర్యలు చేపడతానే హామీనిచ్చినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ దాసరి పోలయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, మహిళా ప్రధాన కార్యదర్శి పద్మ తదితరులున్నారు.

కోవూరులో 4.1 సెంటీమీటర్ వర్షం

ప్రజాశక్తి-కోవూరు

గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కోవూరులో 4.1 సెంటీమీటర్ వర్షం కురిసింది. ఈ వర్షం వలన రైతులు కొంత ఇబ్బందులు పడుతున్నారు.

102.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ప్రజాశక్తి-బిట్రగుంట

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా బోగోలు మండలంలో వర్షాలు కురుస్తున్నాయి. శని, ఆది వారాలలో మండలంలో 102.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. దీంతో మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పొంగిపొర్లుతున్న వాగులు వంకలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజల అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ముంపు ప్రాంతాల్లో జనసేన పర్యటన

ప్రజాశక్తి-కావలి



జనసేన నాయకులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కావలిలోని పలు ప్రాంతాలను సందర్శించారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించాలంటూ ఆర్.డి.ఒ.కి కార్యాలయం లోని సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కావలిలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల జనతాపేట నార్త్, వైకుంఠపురం ఫస్ట్ లైను, రెండవ లైను పూర్తిగా నీటమునిగి ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయన్నారు. ఆ ప్రాంతం మొత్తం నడుము లోతు నీటితో మునిగి ఉందన్నారు. అదేవిధంగా అడవిరాజుపాలెం గిరిజన కాలనీలో సుమారు 200 పైన కుటుంబాలు నీట మునిగి ఇళ్లలోకి నీళ్లు రావడం రోడ్డు సుమారు మనిషి లోటు నీటితో మునిగి దారి లేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. నేషనల్ హైవే ఆనుకొని ఉందన్నారు. దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ నాయకులు అక్రమ లేఅవుట్ వేసి పంట కాల్వలను పూడ్చి ప్రహరీ గోడ కట్టడం వల్ల నీళ్లు పోయే దారిలేక ముఖ్యంగా అడవిరాజు పాలెం ముంపునకు గురైందన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు, జలవనరుల అధికారులు తగు చర్యలు తీసుకొని కావలి లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీటమునిగి ఇళ్ల వారికి ఒక్కొక్క కుటుంబానికి రూ.20వేల నుండి రూ.50వేల వరకు ఆర్థికసాయం వెంటనే అందించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. నాయకులు వెంకట సుబ్బయ్య, పోబ్బా సాయి, రిషికేస్, సుధీర్, మస్తాన్, నాగార్జున, కిషోర్, ప్రవీణ్, తదితరులున్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి-అల్లూరు : గత కొద్ది రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రైతులందరూ రబీ పంటను సాగు చేసుకునేందుకు సమాయత్తం కాగా జోరు వర్షాలతో బెంబేలెత్తుతున్నారు. గతంలో వర్షాలు కురిసిన తదుపరి కొద్ది రోజులు తెరపివ్వడంతో ముమ్మరంగా నారుమడులు ఏర్పాటు చేసుకుని అందులో విత్తనాలను చల్లి అంతా సిద్ధం చేశారు. కాగా పులక ఆరబెట్టుకునే సమయంలో భారీ వర్షాలకు పొలాల్లో ఉన్న నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేనందున విత్తనాలు కుళ్లిపోవడం జరుగుతుందని, అలాగే నారు పాచిపోవడం లాంటి సంఘటనలు అధికంగా ఉంటాయని రైతులు వివరించారు. ముందుగా విత్తనాలు చల్లుకున్న రైతులు అక్కడక్కడ నాట్లను మొదలుబెట్టడం జరిగింది. లోతట్టు ప్రాంత రైతుల బాధలు వర్ణనాతీతం ప్రవాహ ఉధృతికి కాలువలు, పొలాలు ఒకటిగా ఉన్న నేపథ్యంలో రైతన్నలు బోరున విలపిస్తున్నారు. ఇప్పటికే చెరువులు నిండుకుండల్లా ఉండగా పలువాగులు, కాలువలు భారీ వర్షాలకు సెలయేర్లను తలపిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఇదే విధంగా తెరిపి లేకుండా వర్షం పడినట్లయితే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుం దని వివరించారు. వర్షాలు ఇంతటితో ఆగిపోవాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.